## నేడు లాటరీ ద్వారా మద్యం షాపుల కేటాయింపు

5లో


# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 14 అక్టోబరు 2024 | 8 పేజీలు


## సాయిబాబా మృతి ప్రభుత్వ హత్యే

**- సంస్మరణ సభలో వక్తలు**

**విశాలాంధ్ర-తిరుపతి:** ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని, అణగారిన ప్రజల పక్షాన, ఆదివాసీల పక్షాన నిలబడినందుకే ప్రభుత్వం ప్రొఫెసర్ సాయిబాబా మరణించేలా చేసిందని పలువురు వక్తలు ఆరోపించారు. సాయిబాబాది సహజమైన మరణం కాదని, అది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ హత్యేనని వారు స్పష్టం చేశారు. తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సాయంత్రం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, ఆ వేదిక కన్వీనర్ పి.అంజయ్య అధ్యక్షతన జరిగిన సాయిబాబా సంస్మరణ సభలో పలువురు ప్రసంగించారు. ఈ సంస్మరణ సభ ప్రారంభానికి ముందు సాయిబాబా మృతికి కొద్ది నిమిషాలు మౌనం పాటించి, ఆయనకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పి.అంజయ్య మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం ప్రజలకోసం పనిచేసే వారిని చంపేస్తోందని, లేదా చనిపోయేలా చేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్య వాదులు దీన్ని ఖండించాలని కోరారు. సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ, సాయిబాబా మరో మూడు నెలలు జైల్లో ఉంటే చనిపోతారని భావించి విడుదల చేశారని అన్నారు. సాయిబాబా తన అవిటితనాన్ని మరిచిపోయి, సమాజ అవిటితనాన్ని పోగొట్టాలనుకున్నారని, ప్రశ్నించేవారికి సాయిబాబా ఇన్స్పిరేషన్ అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ రాఘవ మాట్లాడుతూ, పదేళ్ళ క్రితం కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించేవారిని చంపడానికి ప్రైవేటు సైన్యాన్ని తయారు చేసి గౌరి లంకేష్, కల్బుర్గి, పన్సారె వంటి వారిని చంపేయించిందని, ఈ హత్యల పట్ల ప్రజల్లో వ్యతిరేకత రావడంతో జైల్లో పెట్టి స్టాన్ స్వామి లాంటి వారిని చనిపోయేలా చేస్తోందని, పదేళ్ళు అండాసెల్లో నిర్బంధించి సాయిబాబా చనిపోయే ముందు విడుదల చేసిందని ఆరోపించారు. ఇవ్వన్నీ ప్రభుత్వ హత్యలేనని స్పష్టం చేశారు. సాహితీ వేత్త సాకం నాగరాజు

2లో

# సిండికేట్‌తో బెల్టుకి కిక్కు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో జిల్లాలో కొత్త మద్యం దుకాణాలపై సిండికేట్ దృష్టిపెట్టింది. తమకు అనుకూలంగా రానిచోట వచ్చిన వారితో ఒప్పందాలు చేసుకుంటున్నారు. భారీ మొత్తంలో గుడ్‌విల్ ఇస్తూ దుకాణాలను నడిపేందుకు సిద్ధం అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సింగిల్ అప్లికేషన్‌లు సమర్పించిన వారికి బెదిరింపులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది.

**- బెల్టు షాప్‌లే టార్గెట్‌గా మద్యం సిండికేట్ల యోచన**

**- ఇప్పటికే బెల్టు కోసం బేర సారాలు**

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో జిల్లాలో కొత్త మద్యం దుకాణాలపై సిండికేట్ దృష్టిపెట్టింది. తమకు అనుకూలంగా రానిచోట వచ్చిన వారితో ఒప్పందాలు చేసుకుంటున్నారు. భారీ మొత్తంలో గుడ్‌విల్ ఇస్తూ దుకాణాలను నడిపేందుకు సిద్ధం అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సింగిల్ అప్లికేషన్ లు సమర్పించిన వారికి బెదిరింపులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. సిండికేట్ గా ఏర్పడి పదుల సంఖ్యలో మద్యం దరఖాస్తులు సమర్పించిన వారిలో ఒంటరి దరఖాస్తులు దడ పుట్టిస్తున్నాయి. ఎలాగైనా షాప్ లు దక్కించుకునేందుకు వ్యూహం సిద్ధం చేస్తున్నప్పటికీ ఏదో ఒక మూలన దడ పుట్టిస్తోంది. ఈ నేపథ్యంలో సిండికేట్ వ్యవహారంలో ఉన్న వారందరూ బెల్టు షాప్‌ల నిర్వాహకులు వద్ద పోటీ తత్వాన్ని నెలకొల్పి వారి వద్ద నుండి అడ్వాన్స్ పేమెంట్లు కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అంతేగాక కొన్ని చోట్ల లీడర్ల జోక్యంతో దరఖాస్తు వేయాలనుకున్న వారు సైతం నిరాశకు గురవడం గమనార్హం. బెల్టుతో ధరలకు రెక్కలు.. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసి ధరలు తగ్గింపు మద్యం ప్రియులను సంతోషం తెచ్చినప్పటికి సిండికేట్ల ఏర్పడితే మాత్రంతో నిరాశ చేకూర్చుతోందంటున్నారు. సాధారణ మద్యం షాప్ లో కన్నా సిండికేట్ గా ఏర్పడితే మద్యం బెల్టు షాప్ ల ద్వారా ఏరులై పారడమే కాకుండా సామాన్యులకు అందాల్సిన మద్యం అందదనే వాదనలు వినపడుతున్నాయి. సాధారణంగా ఉండే ధరకంటే ఒక బాటిల్ పై అదనంగా చెల్లించాల్సి ఉంది. దీనిద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు బెల్టు షాప్‌లు

2లో

# నేటి నుండి జిల్లాలో భారీ వర్షాలు

**- 14 నుండి 17వ తేదీ వరకు తిరుపతి జిల్లాకు భారీ వర్ష సూచన**

**- మత్స్యకారులు సముద్రంలో చేపలవేటకు వెళ్ళరాదు**

**- పునరావాస కేంద్రాల ఏర్పాటుకు సిద్ధంగా వుండాలి**

**- ఎట్టి పరిస్థితిలోనూ మానవ, పశు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకూడదు**

**- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**

**విశాలాంధ్ర-తిరుపతి:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని భారత వాతావరణ శాఖ వెల్లడించిన మేరకు నైరుతి బంగాళాఖాతంలో సోమవారానికి అల్పపీడనం ఏర్పడనుందనే హెచ్చరికలు మరియు రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల అక్టోబర్ 14 నుండి 17 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అందరు అధికారులు అప్రమత్తంగా ముందస్తు చర్యలు చేపట్టి 24-7 కంట్రోల్ రూం పని చేసేలా ఏర్పాటుతో ఎలాంటి విపత్తునైన ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండి ఎలాంటి మానవ ప్రాణ, పశు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్, ఎస్పి సుబ్బరాయుడు, జెసి శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ జిల్లా అధికారులతో కలిసి అన్ని రెవెన్యూ డివిజన్ల, మండల, గ్రామ, వార్డు సచివాలయ అధికారులతో రానున్న భారీ వర్షాల అప్రమత్తతపై ముందస్తు చర్యల్లో భాగంగా చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నాలుగు రోజుల్లో అక్టోబర్ 14 నుంచి 17 వరకు రాయలసీమ జిల్లాలలోని సత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లా, చిత్తూరు జిల్లా,తిరుపతి, కడప తదితర జిల్లాలలో భారీ వర్షాలు కురువనున్నాయని, ఈ నేపథ్యంలో గౌరవ హెూం శాఖ మంత్రి మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ రెవెన్యూ వారు శనివారం ఈ అంశంపై సమీక్షించారని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా తిరుపతి జిల్లాలో తీర ప్రాంత మండలాలైన గూడూరు డివిజన్లోని చిల్లకూరు, వాకాడు, కోట సూల్లూరుపేట డివిజన్ తడ తదితర తీరప్రాంత మండలాలు, గ్రామాల పరిధిలోని అధికారులు మరింత అప్రమత్తతో వ్యవహరించాల్సి ఉందని, అలాగే జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు మున్సిపాలిటీలలో ఎలాంటి మానవ పశు ప్రాణ నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉందని, అధికారులు దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలనీ ఆదేశించారు. ముఖ్యంగా తిరుపతి పట్టణంలో భారీ వర్షాలు కురిస్తే పట్టణ ప్రాంతం నీట మునగకుండా ఫ్లడ్ డ్రైన్లు కాలువలు డీసిల్టేషన్ చేపట్టి, మురుగు నీరు సాఫీగా పారే విధంగా చెత్త నిలువ లేకుండా

2లో

## వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

**విశాలాంధ్ర-చిత్తూరు:** భారత వాతావరణ శాఖ వారి హెచ్చరికలు నేపథ్యం లో సోమవారంనుండి 16 తేదీ వరకు రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులందరూ ప్రధాన కార్య స్థానాలలో ఉంటూ అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.చిత్తూరు జిల్లా లో ఈనెల 14 నుండి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటల పాటు పని చేసేలా కంట్రోల్ రూమ్ నందు రెండు షిఫ్టు లలో సిబ్బందికి విధులు కేటాయించడం జరిగిందని.కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356 అని తెలిపారు. జిల్లా అధికారుల నుండి మండలస్థాయిఅధికారుల వరకుఅందరూఅప్రమత్తం గా ఉండాలని అధికారులందరూ వారి ప్రధాన కార్య స్థానం నందు అందుబాటు లో ఉండాలని ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## సాయిబాబా మృతి ప్రభుత్వ హత్యే

**(మొదటి పేజీ తరువాయి)** మాట్లాడుతూ కామ్రేడ్ అన్న మాటకు నూటికి నూరు పాళ్ళు సరైన వ్యక్తి సాయిబాబా అంటూ, మన కాలపు పోరాట యోధుడని కొనియాడారు. సభలో సీపిఎం జిల్లాకార్యదర్శి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, రచయిత ఓ.రమణ, పౌరచైతన్య వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాకా ప్రసాద్, ఏ ఎన్. పరమేశ్వరరావు, లక్ష్మయ్య, భూమన్, క్రాంతి, ప్రతాప్, పెంచలయ్య, సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, డాక్టర్ బాలాజి తదితరులు పాల్గొని సాయిబాబాకు నివాళులర్పించారు.

## సిండికేట్‌తో బెల్టుకు కిక్కు

**(మొదటి పేజీ తరువాయి)** బారంగా మారనున్నాయి. అధికారులు సిండికేట్ లను ప్రోత్సహించి బెల్టు షాప్ లు నడుపుతారా లేక ప్రభుత్వానికి మచ్చ రాకుండా చూస్తారా వేచి చూడాల్సింది. బెల్టుతో బ్రాండ్లు పక్కకి... సిండికేట్ల వ్యవహారంలో ప్రధానంగా ఉన్న మద్యం బ్రాండ్ లను పక్క దోవ పట్టించడం బెల్టు షాప్ లలో విక్రయించి సొమ్ములు చేసుకోవడం. న్యాయమైన అలాగే రెగ్యులర్ గా మద్యం ప్రియులు తీసుకునే బ్రాండ్ మద్యాన్ని సాధారణ షాప్ లలో విక్రయించుకుండా బెల్టు షాప్ ల ద్వారా ఆ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తారు. అంతేగాక బెల్టు షాప్ ల వలన మద్యం కల్తీ జరిగే అవకాశాలు లేకపోలేదు.

## ఓం శక్తి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**విశాలాంధ్ర-తిరుపతి రూరల్:** తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం పంచాయతీ, శ్రీనగర్ కాలనీలో వెలసిన ఓం శక్తి దేవాలయంలో అమ్మవారికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధా రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఓం శక్తి భక్తుల ఆహ్వానం మేరకు పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా శ్రీ కలశ దీప చక్ర హోమంను ఓం శక్తి భక్తులు ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో జరిగిన సుమంగళి పూజలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఓం శక్తి అమ్మవారిని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే దంపతులు తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు, గ్రామస్తులకు ఓం శక్తి కమిటీ సభ్యులు పసుపు, కుంకుమ, పసుపు దారం పంపిణీ చేశారు. అనంతరం భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు.

## ఆటో కార్మికుల సంక్షేమమే ఏఐటియుసి ధ్యేయం

### ఆటో కార్మికులకు సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలి- రాధాకృష్ణ పిలుపు

**విశాలాంధ్ర-తిరుపతి:** రాఘవేంద్ర నగర్ లో శ్రీ వివేకానంద ఆటో స్టాండ్ ను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి ఏ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శివ సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథం ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కే రాధాకృష్ణ ఎన్టీరవేలు మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఏఐటియుసి పనిచేస్తుందని ఆటో కార్మికులందరినీ ఐక్యపరిచి ట్రాన్స్‌పోర్ట్ రంగాన్ని పరిరక్షించుకోవడం కోసం ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేస్తున్న ఆటో కార్మికులందరికీ సంక్షేమ చట్టం సాధించాలని అందుకోసం పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తుంది ఏఐటియుసి అనుబంధంగా శ్రీ వివేకానంద ఆటో స్టాండ్ ను ప్రారంభం చేసుకోవడం చాలా శుభ పరిణామం వారు అన్నారు. అలాగే ఆటో కార్మికులు ఐక్యమత్యంగా మెలగాలని తాగి వాహనాలు నడపకుండా క్రమశిక్షణతో ఉండాలని అలాగే ఆటో రంగం పరిరక్షణ కోసం ఆటో కార్మికుల సంక్షేమ చట్టం సాధన కోసం పోరాటాలలో కలిసి రావాలి అని వాడు అన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్. ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి శివ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ సిపిఐ నిర్వహిస్తున్న పోరాటాల్లో మీరంతా భాగస్వాములు కావాలి అని వారు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ (ఏఐటియుసి) నగర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ప్రసంగించారు.ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు రాము రవి ప్రేమ్ కుమార్ మురుగేష్ మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## నేటి నుండి జిల్లాలో భారీ వర్షాలు

**(మొదటి పేజీ తరువాయి)** చర్యలు చేపట్టాలని తిరుపతి మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అలాగే అన్ని మునిసిపాలిటీ, పంచాయతీలలో కూడా కాలువలు శుభ్రపరచాలి అని అన్నారు. జిల్లా, డివిజన్ మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని అందులో రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, విద్యుత్ తదితర సంబంధిత శాఖలు అధికారులు ఉండాలని 24/7 ఈ కంట్రోల్ రూమ్ లు పని చేయాలని వాటికి సంబంధించిన ఫోన్ నెంబర్లను మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. పునరావాస ఏర్పాట్లు సిద్ధంచేయాలని, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సెలవుల్లో వుంటే వెంటనే విధుల్లో చేరి వారి ప్రధాన కార్యస్థానంలో అందుబాటులో వుండాలని ఆదేశించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానికంగానే 24 గంటలు అందుబాటులో వుండాలి అన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు, డిఎస్పి లు తమపరిధిలో ఎలాంటి మానవ, పశు సంపద నష్టం జరగకుండా ప్రణాళికలు చేపట్టి, ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాలలో ఈ రోజే అధికారులు పర్యటించి అవసరమున్న చోట చేపట్టాల్సిన పునరావాస కేంద్రాలు, లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. పునరావాస కేంద్రాలల్లో అన్ని వసతులు వుండేలా చూడాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దారులు ఎస్.హెచ్.ఓ లు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అన్నారు. పెట్రోల్ బంకు లో డీజల్, పెట్రోల్ అత్యవసర పరిస్థితుల్లో తగినంత స్టాక్ ఉండేలా చూడాలని, గ్యాస్ సిలిండర్లు అందుబాటులో వుండాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో డిపిఓ, మునిసిపల్ శాఖలు నేడే మురికి కాలువలు పూర్తి స్థాయిలో శుభ్రపరచాలనీ, ఆర్ డబ్ల్యుఎస్ శాఖ రక్షిత మంచినీటి ఏర్పాటులో అవాంతరం లేకుండా, బ్లీచింగ్ సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. రహదారులకు సంబంధించి పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి శాఖలు ఇరిగేషన్ శాఖ చెరువులు, వాగులు, వంకల వద్ద, కాజ్వేల వద్ద వారి సిబ్బందిని నియమించి పర్యవేక్షించాలి అన్నారు. విపత్తు నిర్వహణలో ఎప్పుడు పూర్తి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. గతంలో విజయవాడ లో సంభవించిన వరదల దృష్ట్యా ముందస్తు చర్యలు జిల్లాలో ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. సముద్రతీర ప్రాంతంలో ఉన్న గ్రామాల మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లి ఉంటే వారిని సత్వరమే వెనక్కి వచ్చేలా, అలాగే రానున్న నాలుగు రోజులు ఈ నెల 17 వరకు మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లరాదని అనుమతి లేదని సదరు విషయాన్ని పోలీసు, రెవెన్యూ అధికారులు, మత్స్య శాఖ అధికారులు టామ్ టామ్, ఇతర మార్గాల ద్వారా వారికి తెలపాలని ఆదేశించారు. రహదారి కనెక్టివిటీ భారీ వర్షాలకు తెగిపోయే అవకాశం ఉన్న వాటిని ముందుగానే గుర్తించి ఇంజనీరింగ్ అధికారులు తగు చర్యలు చేపట్టాలని, అలాగే ఇరిగేషన్ శాఖ వారు చెరువుల కాలువల కరకట్టలు బలహీనంగా ఉన్న వాటిని బలోపేతం చేయాలని సూచించారు. వరద నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, క్లౌడ్ బరస్ట్ జరిగితే ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరిగే అవకాశాలుంటాయనే నేపథ్యంలో తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. మునిసిపల్ కమిషనర్ తిరుపతి కి సూచిస్తూ గత 2021 వరదల అనుభవాల దృష్ట్యా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాజ్వేల పై నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే ఎలాంటి వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని పోలీసు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. వర్షంతో పాటు సుమారు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రెస్క్యూ ఆపరేషన్ కు సంబంధించిన సామాగ్రి, బోట్ ల ఏర్పాటు సిద్ధంగా ఉండాలని, మత్స్యశాఖ అధికారి గజ ఈతగాళ్లను గుర్తించాలని, పడవలను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఇబ్బందులు తలెత్తితే వెంటనే పునరుద్ధరణ జరగాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో పశువులను గ్రామాల్లో ఆరు బయలు ప్రాంతాల్లో మేతకు తీసుకెళ్లకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవడం ద్వారా పిడుగుపాటుకు గురికాకుండా ఉంటారని పశుసంవర్థక శాఖ అధికారులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కమ్యూనికేషన్ నెట్వర్క్ బ్రేక్ కాకుండా ముందస్తుగా జనరేటర్ల పనితీరు, వాటికి కావలసిన అంశాలను ముందస్తుగా సమకూర్చుకోవాలని అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. చెరువులు కుంటల వద్ద పిల్లలు ఆడుకోవడం వంటివి జరగకుండా చూడాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు తగినంత మందులు పిహెచ్‌సిలలో అందుబాటులో ఉండేలా చూడాలని, అలాగే రానున్న పది రోజులలో కాన్పులు అయ్యే గర్భిణీలను గుర్తించి వారిని సమీపంలోని పిహెచ్సి సిహెచ్సి ఆసుపత్రుల నందు చేర్చాలని సూచించారు. జిల్లాలోని పలు జలపాతాల పర్యాటక ప్రాంతాలైన కైలాసకోన, అర్రె, తలకోన తదితర వాటర్ ఫాల్స్ నందు, సముద్ర బీచ్ ప్రాంతాల నందు అక్టోబర్ 14 నుండి 17 వరకు నాలుగు రోజుల వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ పర్యాటకులకు అనుమతి లేదని, ఆ దిశలో అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భారీ వర్ష సూచనల మేరకు రేపటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రతి నియోజక వర్గానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని వారు అన్ని అంశాలు పర్యవేక్షించి ఎప్పటికప్పుడు సమన్వయం చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలోనూ మానవ, పశు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకూడదని ఆ దిశలో ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ నందు 24-7 కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని సదరు నంబర్ 087722 36007 కు సమాచారం కొరకు మరియు అత్యవసర పరిస్థితుల్లో కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎస్పీ మాట్లాడుతూ ఎస్.ఈ ఆర్ అండ్ బి మరియు ఏపీ ఎస్పీడీసీఎల్ వారు ఏవైనా గాలులకు రోడ్డుపై చెట్లు పడిపోయినచో వాటిని త్వరితగతిన క్లియర్ చేయడానికి మొబైల్ వాహనాలతో ఏర్పాటు ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తత పరమైన అంశాలపై మీడియా ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. జెసి మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ వారు తగినంత నిత్యావసర సరుకులు అన్ని మండలాలలో నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక నెల రేషన్ ముందస్తుగా తీరప్రాంతాలలో అందుబాటులో ఉంచుకోవాలి అని ఆదేశించారు. కంట్రోల్ రూంలు 24-7 సక్రమంగా పనిచేసేలా చూడాలని, అందులో సంబంధిత అధికారులు తప్పక ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా అధికారులు పాల్గొనగా, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు, సచివాలయం ఉద్యోగులు వీడియ కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.


మహారాజశ్రీ గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు: శ్రీకాళహస్తి

**IA.No. 517/2020**

Between: O.S.No: 170/2020

**Avula Anuradha**

Vs ......Petitioner

**Pothuri Sreenivasulu Naidu, Vuppalapati Sumalatha**

..... Respondents No: 25, 27

**IA. Notice to Respondents No: 25, 27**

ఇందు మూలంగా తెలియజేయడం ఏమనగా పై దావ నందు Petitioner, Respondents No: 25, 27 అయిన మీ మీద సదరు కోర్టు నందు పై పిటిషన్‌ను దాఖలు చేసి యున్నారు. సదరు Petition పై కోర్టు నందు 14-10-2024 ఉదయం 10-30 గం॥ లకు వాయిదా ఉన్నది. కావున ఆ దినము మీరు హాజరు అయ్యి మీరుగాని మీ వకీలుఉ ద్వారా గాని మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలయును. అట్లు హాజరు కానియడల సదరు Petition మీ పరోక్షమున తీర్మానించబడును.

**P.వెంకటా చలపతి,**
బి.ఎ, ఎల్ఎల్‌బి,
న్యాయవాది,
శ్రీకాళహస్తి.

మహారాజశ్రీ గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, శ్రీకాళహస్తి

**O.S.No. 170/2020**

Between:

**Avula Anuradha**

Vs ...... Plaintiff

**Pothuri Sreenivasulu Naiduu Vuppalapati Sumalatha**

.... Defendants No: 25, 27

**Suit Samuns to Defendants No. 25, 27**

ఇందు మూలంగా తెలియజేయడం ఏమనగా పై దావానందు Plantiff, Defendants No. 25, 27 అయిన మీ యిరువురి మీద సదరు కోర్టు నందు బాగ పరిష్కారం దావాను దాఖలు చేసినారు. సదరు దావాపై కోర్టు నందు 14-10-2024 వాయిదా వున్నది. కావున ఆదినము మీరు 1-30 గం॥లకు హాజరు అయ్యి మీరుగాని మీ వకీలు ద్వారాగాని ఆక్షేపణలు తెలియజేసుకొనవలయును. అట్లు హాజరు కానియడల సదరు దావాను మీపరోక్షమున తీర్మానించబడును.

**P.వెంకటా చలపతి,**
బి.ఎ, ఎల్ఎల్‌బి,
న్యాయవాది,
శ్రీకాళహస్తి.

## తుపాను నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు: కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన అవర్తనం వలన భారీ వర్షాలు కురవనుండడంతో ప్రజలకు సహాయ చర్యలు అందించేందుకు వీలుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంట్రోల్ రూము నందు 24 గంటలు నగర పాలక సంస్థ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తుఫాను వలన ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూము నంబర్ 0877 2256766 ను సంప్రదించాలని అన్నారు. సోమవారం నుండి నాలుగు రోజుల పాటు వర్షాలు ఎక్కువగా కురవనున్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎటువంటి సహాయక చర్యలకైనా కంట్రోల్ రూము ను సంప్రదించాలని ప్రజలను కోరారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేశామని, ప్రజలు వ్యయప్రయాసలకు ఓర్చి రావొద్దని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## నేటి నుంచి జిల్లాలో 'పల్లె పండుగ'

విశాలాంధ్ర-చిత్తూరు: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పన కోసం నిర్దేశించిన పల్లె పండగ వారోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ వారోత్సవాలను ఈనెల 20 వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలతోపాటు ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా చేపట్టబోయే పనులు, పూర్తిచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి వివరాలను తెలిపేలా సిటిజన్ నాలెడ్జ్ బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా రోజువారిగా ఎంపీ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా రూట్ మ్యాప్ లను సిద్ధం చేశారు. జిల్లాలో 1356 సిసి రోడ్లు, 14 బీటీ రోడ్లు నిర్మాణ పనులకు సాంకేతి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఉపాధి హామీ పనులతో పాటు ఎంపీ నిలువుతో చేపట్టే పలు కార్యక్రమాలకు భూమి పూజ చేయనున్నారు. జిల్లాలో పూర్తయిన సిసి రోడ్లు, గోకులం షెడ్లు తదితర అభివృద్ధి పనులను ఈ కార్యక్రమం లో భాగంగా ప్రారంభించడంతోపాటు పలు పనులకు భూమి పూజ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలని అధికారులు పిలుపునిచ్చారు. జిల్లాలో ఈ వారోత్సవాలు విజయవంతం చేయడానికి అధిక యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

## తుపాన్ హెచ్చరికతో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రానున్న మూడు నాలుగు రోజుల్లో ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మేరకు ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారయంత్రాంగం అప్రమత్తం చేస్తూ శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం నందు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొని తుఫాన్ హెచ్చరికతో ముందస్తు చర్యలను జిల్లా కలెక్టర్ సూచనల మేరకు తీసుకున్నారు. అక్టోబర్ 14 నుండి 17 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ వారి హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా, డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయం స్థాయి సిబ్బందితో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. 10 కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 9966524952తో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంచనున్నట్లు ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు వంకలు, లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించాలన్నారు. వర్షాలు అధికంగా కురిస్తే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంత ప్రజలకు తరలించాలని సూచించారు.

### పద్మావతి తిరుచానూరు

## ట్యాక్సీ స్టాండ్‌ను ప్రారంభించిన ఏఐటియుసి

విశాలాంధ్ర-తిరుపతి: ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కె రాధాకృష్ణులు మాట్లాడుతూ ఆటో కార్మికులందరూ ఐక్యమత్యంతో మెలగాలని ప్రయాణికుల పట్ల మర్యాదగా వాడిని గమ్యస్థానాలకు సకాలంలో చేర్చాలని ఏఐటీయూసీ సంఘంలో సభ్యులుగా మీరంతా ఉన్నందుకు ఏఐటియుసికి మంచి పేరు వచ్చేలా మెలగాలని తాగి వాహనాలు నడపకుండా క్రమశిక్షణతో ఉండేలా నెల సమావేశాలు జరుపుకొని సభ్యుల ఐక్యమత్యంగా ఉండేలా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ట్రాన్స్పోర్ట్ రంగా వ్యతిరేక కార్యక్రమాలకు పెద్ద ఎత్తున పోరాటాలలో భాగస్వాములు కావాలని తిరుచానూరు తిరుపతి లోకల్ టెంపుల్ యాత్రికులను ఎంత గౌరవ మర్యాదలతో మనం మెలుగుతామో అంత మంచి పేరు మనకు వస్తుందని ఎక్కించుకునేటప్పుడు ఎంత సంతోషంగా చిరునవ్వుతో మనం వారిని ఆహ్వానిస్తాము వారిని దించేటప్పుడు కూడా అదే రకమైన గౌరవ మర్యాదలతో చిరునవ్వులతో వారిని వీడ్కోలు పలికేలా టాక్సీ డ్రైవర్ లందరూ మెలగాలని పోలీసుల వైపు నుండి ఆర్టిఓ అధికారుల వైపు నుండి వచ్చే సమస్యలను ఏఐటియుసి సహాయ సహకారాలతో పరిష్కరించుకోవాలని కార్మికులు కార్మికులు మధ్య సగాధాలు రాకుండా వాటిని శాంతి యుతంగా సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథం. టాక్సీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సురేష్. ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి శివ నగర కార్యదర్శి వెంకటేష్ గుజరీ సంఘం నాయకులు అల్లాబకాస్ లు మధ్యాహ్నం యూనియన్ నాయకులు శ్రీనివాసులు వారికి మద్దతుగా పాల్గొన్నారు ఈ టాక్సీ యూనియన్ ప్రారంభ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఎల్కే నాయుడు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో నాయకులు రైల్వే బాల. ఆర్వి రమేష్. శ్రీ పద్మావతి టాక్సీ యూనియన్ అధ్యక్షులు రహంతుల్లా. బాలు లోకనాథ్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి బాలు, ధనుష్ కుమార్ వంశీకృష్ణ బాలకృష్ణ రాజు విజయ శంకర్ తిరుమల కిరణ్ కుమార్. బాలు లోకనాథ్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి బాలు, యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో ట్యాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో వైభవంగా శ్రీకల్యాణ వెంకన్న చక్రస్నానం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం ఉదయం చక్రస్నానం వైభవంగా జరిగింది. ఉదయం 6.00 గంటల నుండి 9 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు తిరుమంజనం సేవను నిర్వహించారు. అనంతరం పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. చక్రత్తాళ్వార్ పుష్కరణి నీటిలో మునిగినపుడు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులతో పాటు కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. గత 9 రోజుల పాటు నిర్విఘ్నంగా సాగిన స్వామి వారి బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, ప్రత్యేకంగా మీడియా ప్రతినిధులకు చెవిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ధ్వజావరోహణంతో ఉత్సవాలు పరిసమాప్తి శని రాత్రి 6.30 నుండి 7.30 గంటల వరకు తిరుచ్చి ఉత్సవం, 7.30 నుండి 9.00 గంటల వరకు ధ్వజావరోహణం వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు. ధ్వజావరోహణంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం అయ్యాయి. కాగా బ్రహ్మోత్సవాల్లో స్వామి వారికి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రతి పంచాయతీ నుంచి సారె తీసుకుని వచ్చి భక్తితో సమర్పించారు. ఉత్సవాలలో ఆఖరు ఘట్టమైన చక్రస్నానంకు తుమ్మలగుంట వాసులు సారె తీసుకుని రాగా చెవిరెడ్డి ఎదురేగి స్వాగతం పలికారు.

## తిరుమలలో కన్నుల పండుగగా 'భాగ్ సవారి'

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో సంవత్సరం లో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన 'భాగ్‌సవారి' ఉత్సవం ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు "భాగ్‌సవారి" ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంత ళ్వారువారు అశ్వత్థ వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయమిచ్చాడు.ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ "భాగ్‌సవారి" ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాలాయిరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అదనపు ఈఓ. సి.హెచ్.వెంకయ్య చౌదరి దంపతులు, పేష్కార్ రామకృష్ణ, పారు పత్తేదారు హిమత్ గిరి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-కార్వేటి నగరం: రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎందుకు నిదర్శనమే వైసిపికి 11 సీట్లు రావడం జరిగిందని జీడి నెల్లూరు రైతు మీడియా కోఆర్డినేటర్ చిన్నబ్బా రాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 74 సంవత్సరాల వయసున్న చంద్రబాబు నాయుడు వరద బాధ్యతలకు పది రోజులపాటు విజయవాడలోనే ఉంటూ లబ్ధిదారులందరికీ అన్ని సౌకర్యాలు అడిగి తెలుసు కొన్న ఏకైక ముఖ్యమంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తోనే లబ్ధిదారులందరికీ న్యాయం జరిగిందని పేర్కొనడం సంతోషమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఒకటవ తేదీన ఉద్యోగస్తులకు జీతాలు, పెన్షనర్లకు ఒకటో తేదీన, వృద్యాప్య పెన్షన్లకి ఒకటో తేదీన పెన్షన్లు ఇవ్వడం ఓ వరమన్నారు. నిరుద్యోగులకి డీఎస్సీ ద్వారా 16,437 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం శుభ పరి నామం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి అక్రమ కేసులు తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



విశాలాంధ్ర-తిరుపతి: విజయదశమి సందర్భంగా స్థానిక శిల్పారామం ఆవరణంలో డాక్టర్.పి.సి.రాయలు సౌజన్యంతో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ మరియు స్థానిక ఉద్యోగస్తులు పర్యాటకులు ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మొదట విజయదశమి సందర్భంగా అమ్మవారిని పూజించి అనంతరం ఆయన ప్రసంగిస్తూ ప్రతినెల మొదటి రోజున అన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్లుచే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 150 మంది సభ్యులు మరియు ప్రజలకు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన సూచనలు సలహాలు డాక్టర్లు ఇప్పించారు. పేద ప్రజలకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దామోదరం శుభోదయం ఆసుపత్రి అధినేత వచ్చే నెల మొదటి రోజున కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం వారిని డాక్టర్ పిసి రాయల్ మరియు డి.ఎస్.పి విశ్రాంత డాక్టర్ రెడ్డెప్ప డాక్టర్ గోవింద బీవీపీ అధ్యక్షులు విజయ్ కుమార్ విజయ్ విశ్రాంత ఇన్స్పెక్టర్ నాయుడు ఇంకా పెద్దలు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 30 వేల రూపాయల ఖర్చులు తనే భరిస్తానని డాక్టర్ అనడంతో సభ్యులందరూ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ దయాబెటిక్స్ భగత్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ రెడ్డెప్ప మాట్లాడుతూ శిల్పారామంలో కూడా క్రమం తప్పకుండా వారి ఆశీర్వాదంతో నిర్వహించి ప్రజాక్షేమం కోరే డాక్టర్ పిసి రాయల్ కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానము వస్త్రదానము మరియు పేద ప్రజల అవసరాలను చేస్తున్న డాక్టర్ పిసి రావుని ఘనంగా సత్కరించారు. విశ్రాంత డిఎస్పి వెంకటరమణ విద్యార్థుల జీవితాన్ని కోసం తన సొంత ఖర్చులతోటి అధ్యాపకులను రప్పించి రామచంద్రపురం మండలంలో యువతను మంచి మార్గంలో పెట్టి మంచి ఉద్యమం అందజేశారు. అందుకు డాక్టర్ పిసి రాయల్ వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉమాపతి అమ్మపల్లి నాయుడు ఇంకా మహిళలు పాల్గొని జయప్రదం చేశారు.

# కాళంగి రివర్‌ను పరిశీలించిన ఆర్డిఓ

## అధికారులందరూ అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం ఆదివారం రెవిన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి డి.ఈ ఇరిగేషన్, సత్యవేడు మరియు ఎఈ ఇరిగేషన్ కలిసి కెవిబి పురం మండలం, కాలంగి గ్రామం నందు గల కాళంగి రివర్‌ను పరిశీలించి రాబోవు వరదల వల్ల నీటి మట్టం పెరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తల పై చర్చించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న జనావాసులని సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు ఎమ్మార్వో సూచనలు

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : భారీ వర్షాల నేపథ్యంలో సిబ్బంది అప్రమతంగా ఉండాలని వరదయ్యపాలెం ఎమ్మార్వో రాజశేఖర్ ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ రేపటి నుంచి భారీ అవకాశాలు కొరిసే అవకాశం ఉందని ఇప్పటికే కలెక్టర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మండలంలో చేప పట్టే ముత్తుకారులు, గర్భవతులు, పిల్లలు, ముసలి వాళ్లు,ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

# మునిదేవరా కార్యక్రమంలో జడ్పి చైర్మన్

విశాలాంధ్ర-పలమనేరు :కూర్మాయి లో సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి కుటుంబీకుల మునిదేవర కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్ పి చైర్మన్ శ్రీనివాసులు ఏ వాసు ముఖ్య అతిథిగా పాల్గొని గిరిష్ కుమార్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, నక్కపల్లి విశ్వనాథ్ రెడ్డి, గణేష్, మాధవరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహారాజ డెకార్స్ ప్రారంభం

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీమహారాజ డెకార్స్ షోరూంను దసరా సందర్భంగా ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని హాజరై శ్రీమహారాజ డెకార్స్ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం అధినేత కొల్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ. ఆధునాతనమైన, నాణ్యమైన ఇంటి అలంకరణ వస్తువులను సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో శ్రీమహారాజ డెకార్స్ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇందులో కర్టన్స్. బెడ్షీట్స్, టవల్స్, బ్లైండ్స్, వాల్ పేపర్స్ వంటి బ్రాండెడ్ కంపెనీలకు చెందిన వస్తువులను కాస్ట్ టూ కాస్టు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూపాల్ నాయుడు, సుధాకర్ చౌదరి, చిల్డ్రన్ అధినేత అంజి, తాజ్ హోటల్ అధినేత జయచందర్ రాజు, రామ్మోహన్ వర్మ. స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం



విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం టీటీడీ ఉద్యోగుల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యంలో అలిపిరి గరుడ సర్కిల్లో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ ఉద్యోగుల సంయుక్త కార్యచరణ సమితి అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా గత 16 ఏళ్లుగా అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 2500 మందికిపైగా భక్తులకు అన్నదానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మావతి చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ భరత్, బర్డ్ ఆసుపత్రి డాక్టర్ క్రాంతి పాల్గొని అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రత్నం శెట్టి, మోహన్రాజ్, బెల్లకొండ ప్రసాద్, విజయకుమార్ రెడ్డి, అరుణ కుమార్, మురళి, మధు, ఉపేంద్ర, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# గిరిజన కాలనీకి దారి చూపించండి సారు

విశాలాంధ్ర- వరదయ్యపాలెం:తిరుపతి జిల్లా తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం పాండూరు గ్రామపంచాయతీ లోని సిద్దేశ్వరపురం గిరిజన కాలనీ వేసిన తారు రోడ్డు పరిస్థితి అత్యంత దయనీయ పరిస్థితికి చేరుకున్న దీనిపై స్పందించిన అధికారగ ణం లేకపోవడం గమనార్హం, గిరిజన కాలనీకి ఏర్పాటుచేసిన రోడ్డు కిరువైపులా ముళ్ళకంచెలు పెరిగిపోవడం తో అత్యవసర సమయాలలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సిద్దేశ్వర గిరిజన గ్రామీణ వాసులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. కొండ ప్రాంతంలో ఉండడంతో, తమ స్థితిగతులు వర్ణాతీతంగా ఉన్నట్లు, గిరిజనను తమ గోడును వెలిబుచ్చారు. ఈ మార్గంలోనే తొండంబట్టు గ్రామపంచాయతీకి చెందిన నాగనందాపురం దళితవాడ వాసులు రాకపోకలను సాగిస్తున్నారు.అత్యవసర సమయాలలో ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలన్నా, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు రహదారి వసతిని కల్పించాలని కోరుతున్నారు. ఏ రీతిలో స్పందిస్తారు. వేచి చూడాల్సిందే. విద్యకు ప్రాధాన్యిస్తున్న గిరిజన కాలనీ పాండూరు గ్రామపంచాయతీలోని సిద్దేశ్వరపురం గిరిజన కాలనీలో తక్కువ కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. ఈ గిరిజన కాలనీ నుండి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఎస్వీ మెడికల్ కళాశాలలో నీట్లో మంచి స్కోరు సాధించి,ఎంబీబీఎస్ సీటును గిరిజనవిద్యార్థిని సాధించడం పట్ల పలువురు ఆ విద్యార్థిని అభినందించారు.

# రాజనేని ట్రస్టు సేవలు

విశాలాంధ్ర- చిల్లకూరు: మండల పరిధిలోని చేడిమాల గ్రామంలో ఆదివారం నలుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, పురిటిపాళెం గ్రామానికి చెందిన విజయమ్మ అనే వ్యాధిగ్రస్తులకు జీవనాధారం కోసం తోపుడు బండిని ట్రస్టు కార్యదర్శి రామయ్య నాయుడు చేతుల మీదుగా అందచేసారు. ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులునాయుడు దాతృత్వంతో దసరా పండుగ సందర్భంగా అవసరమైన వారిని ఆదుకోవడం జరిగింది. ట్రస్టు సభ్యులు వెంకటేశ్వర్లునాయుడు, చంద్రయ్య నాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నత పాఠశాలకు

# పూర్వ విద్యార్థుల నగదు విరాళం

విశాలాంధ్ర - సోమల: సోమలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981-82 సంవత్సరంలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సాయంగా 60 వేల రూపాయల నగదును ప్రధాన ఉపాధ్యాయులు హరినాథ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదివిన పాఠశాలలో అభివృద్ధి పనులు చేసి పాఠశాలకు తోడ్పాటు అందించాలన్న సదుద్దేశంతో విరాళాన్ని అందజేసినట్టు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అందజేసిన విరాళాన్ని ఆర్వో ప్లాంట్ భద్రత కోసం ఏర్పాటు చేసే గేట్లకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షకీల్, ఉమాశంకర, జనార్ధన్, రమాపతి, జిసి కె ప్రసాద్, భాస్కర రామారావు, రాజేశ్వర నాయుడు, కోదండన్న తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ క్లబ్ ను ప్రారంభించిన గాలి భాను ప్రకాష్



విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో శివ సాయి నగర్లో నూతనంగా నిర్మించిన బివిఎస్ స్పోర్ట్స్ క్లబ్ ను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు యువత ఈ స్పోర్ట్స్ క్లబ్‌ను ఉపయోగించవలసిందిగా ఆయన కోరారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ సరదాగా క్రికెట్ ఆడి యువతకు జోష్ అందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి: కమిషనర్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: వాతావరణ శాఖాధికారుల సూచనలు మేరకు నాలుగు రోజులుపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ తెలిపారు. అందువల్ల లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు, శిదిలావస్థకు చేరిన భవనాల్లో నివసించే ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. అత్యవసర సేవలకు 7075067503, 7989995876 లను సంప్రదించాలని తెలిపారు.

# వరగలి అడ్డరోడ్డువద్ద ప్రమాదం: వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని వరగలిఅడ్డరోడ్డు జరిగిన రహదారి ప్రమాదం లో క్రిష్ణాపురం గిరిజన కాలనీ కి చెందిన లక్ష్మయ్య ప్రాణాలు కోల్పోయారు. రహదారి దాటుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. చిల్లకూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొన్న ద్విచక్రవాహనం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం పరిధిలోని బూరగ మాను సమీపంలో ఆగి ఉన్న సరుకు రవాణా వాహనాన్ని ఢీకొన్న ద్విచక్ర వాహనం.ఇరువురు గాయాలు వైద్యశాలకు తరలించారు. పోలీసుల కథనం మేరకు పుంగనూరు నుండి తిరుపతికి వెళ్ళుతున్న సరుకు రవాణా వాహనం బూరగమాను వద్దకు రాగానే పంచర్ కావడంతో ఒకవైపున నిలబెట్టి రిపేరు చేస్తున్నటువంటి డ్రైవర్లు క్లీనర్లు. ఇదిలా ఉండగా పుంగనూరు నుండి ద్విచక్ర వాహనంలో సదుంకు చెందిన మునిరత్నం కుమారుడు హరీష్ (30 ) ద్విచవాహనాన్ని నడుపుతూ బూరగమాను వద్ద ఆగి టైర్లు రిపేరు చేసుకొంటున్న సరుకు రవాణా వాహనంను గుద్దడంతో గౌస్ బాషా, చాంద్ బాషాలకు గాయాల య్యాయి. ఈ క్రమంలో ఒకరికి కాలు విరగగా ఒకరికి గాయాలు కావడంతో ప్రభుత్వ వైద్యశాల తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివశంకర్ తెలిపారు.

# కోడి పందాల స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని చెల్లిగానిపల్లి సమీపంలోని పొలాల్లో కోడిపందాలు నిర్వహిస్తున్న పలువురు నిర్వాహకులతో పాటు 10మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి సుమారు 17-650/- రూపాయలు నగదు మరియు రెండు పందెం కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్లు కుప్పం గ్రామీణ సీఐ మరియు ఇంచార్జీ ఎస్ఐ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పలమనేరు: సిపిఎం 14వ జిల్లా మహాసభలు ఈనెల 26,27 తేదీల్లో చిత్తూరులో జరుగుతున్నాయని వీటిని జయప్రదం కోసం ఆదివారం పలమనేరులో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ జిల్లా విభజన అయినప్పటి నుంచి జిల్లాలో అనేక రకాల పోరాటాలు చేసిన సిపిఎం పార్టీ మహాసభలకు ప్రజలందరూ విరివిగా సహాయ సహకారాలు అందించి జయప్రదానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్సీ, ఎస్టీలకు డీఎస్సీకై ఉచిత శిక్షణ

## - ఏ ఎస్ డబ్ల్యూటి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : టెట్‌లో అర్హత సాధించిన ఎస్సీ , ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీ ద్వారా ఉచిత శిక్షణ ఇప్పించనున్నట్లు ఏ ఎస్ డబ్ల్యూటి షకీల పేర్కొన్నారు. గంగాధర నెల్లూరు మండల పరిధిలోని అర్హులైన ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తులు జ్ఞానభూమి పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు. ఈనెల 11 నుంచి 21 లోపు దరఖాస్తులు పంపాలన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఈనెల 27న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ టెస్టులో అర్హులైన వారికి మెరిట్ లిస్టు ప్రకారం ఉచిత శిక్షణ అందిస్తామన్నారు. ఈ శిక్షణలో ఉచిత బోధన, ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. టెట్ లో అర్హత సాధించిన వారికి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునే వారైతే వార్షిక ఆదాయం రూ. 2.50 లక్షలు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మూలస్థానం ఎల్లమ్మకు

# పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: కరుణామయి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ నియోజకవర్గంలోని ప్రజలందరినీ చల్లంగా చూడాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ప్రార్థించారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆఖరి రోజు శనివారం సాయంత్రం పులివర్తి సుధా రెడ్డి సత్య ప్రమాణాలకు నెలవైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మకు పట్టు వస్త్రాలను, పూజా సామాగ్రిని సమర్పించారు. ఆలయ మర్యాదలతో ఆమెకు అమ్మ వారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు ఇచ్చారు. అందరి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే పులివర్తి నానికి అమ్మవారు అఖండ శక్తినీ ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె కొత్తపేటలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, గౌస్ బాషా, కూటమి పార్టీల నాయకులు, యువత, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు జీవోను తుంగలో తొక్కిన ఈవో

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీలో పారిశుద్ధ కార్మికులు డ్రైనేజీ పరిశుభ్రత మిషన్ ద్వారా చేయవలసిన పనులను కూడా పంచాయతీ కార్మికుల ద్వారా చేతులకు గ్లౌజు లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. చేతికి గ్లౌజులు బీచ్ డ్రస్సు మాస్కులు వారికి అందించకుండానే ఇలా పనులు చేపడుతున్నారు. ఈ తంతు జిల్లాలో నారాయణవనం మేజర్ పంచాయతీలో ఈ ఈవో హవా జరుగుతున్న పనులే నిదర్శనం. మిషను ద్వారా చేయవలసిన పనులు గ్లౌజులు లేకుండానే చేతిలో దుర్వాసన బురదతో ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఉన్నా వారి ద్వారానే పనులు ఇలా చేయిస్తున్నారు. పంచాయతీ ఈవో తీరు బాగాలేదని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు సంబంధించిన అధికారులు తక్షణమే ఆయనపై చర్య తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు. లేనిపక్షంలో ప్రజాసంఘాలు పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేస్తారని హెచ్చరిస్తున్నారు

# వైభవంగా కలశ ఆరాధన

విశాలాంధ్ర-గంగాధర్ నెల్లూరు: మండల పరిధిలోని కృష్ణం పల్లి గ్రామంలో పోలు వంశస్థుల చేత నిర్మించబడిన శ్రీ అంకాల పరమేశ్వరి సమేత బాల గురునాథ స్వామి ఆలయ కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు పురోహితులు అనంతశయనం అయ్యంగార్ ఆధ్వర్యంలో కలశ ఆరాధన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం నాడు కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 15 కు గ్రీవెన్స్ మార్పు : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : నగరంలో సోమ వారం జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల ఈ నెల 15 వ తేదీ మంగళవారంనకు మార్పుచేయడమైనదని, సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారులు ఈ మార్పును గమనించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా అధికార యంత్రాంగామంతా విధిగా హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

# ఎస్టీయూ రాష్ట్ర నేత సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

విశాలాంధ్ర -చిత్తూరు : ఎస్టీయూ నేత గంట మోహన్ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని ఏఐటియుసి అనుబంధ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం చిత్తూరు నగరంలోని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకుల ముఖ్యుల సమావేశం ఎస్ టి యు కార్యాలయంలో కె .రమాదేవి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి విచ్చేసిన ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు మాట్లాడుతూ ఎలాంటి కారణం లేకుండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం,వారి హక్కుల సంక్షేమ కోసం నిక్కచ్చిగా జిల్లా విద్యాధికారి డిఇఓ గారిని నిలదీసినందుకు కక్ష పెట్టుకుని గంటా మోహన్ ను సస్పెండ్ చేయడాన్ని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు డిఇఓ గారు గంటా మోహన్ సస్పెండ్ ను బేషరతుగా ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాలతో దశల వారీగా డీఈఓ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమము చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. జిల్లా విద్యాధికారి దేవరాజు వద్దకు సమస్య పైన అర్జీ రూపంలో తీసుకెళ్తే సరైన సమాధానం చెప్పడం లేదని, అతని యొక్క తీరు సరిలేదని వాపోయారు, ఉపాధ్యాయుల సమస్యలను డి ఇ ఓ దృష్టికి తీసుకొని పోకూడదా? సమస్యల పైన డిఇఓ ను ప్రశ్నించకూడదా ? నిలదీయకూడదా ? ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా ?అని సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి పద్ధతులు మానుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాల ద్వారా సమాధానం చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# నేడు లాటరీ ద్వారా మద్యం షాపులు కేటాయింపు

## జిల్లాలో 104 షాపులకు గాను 2266 దరఖాస్తులు

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించి లాటరీ ప్రక్రియను సోమవారం అధికారులు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 104 మద్యం షాప్ లకు గాను 2266 దరఖాస్తులు అందాయి. ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా అందిన దరఖాస్తులను సంబంధించి షాపులు వారిగా జిల్లా ఎక్సైజ్ అధికారులు క్రోడీకరించి ఈ లాటరీ ప్రక్రియను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించనున్నారు. జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరంలోని ఆర్ ఆర్ గార్డెన్ కళ్యాణ మండపంలో ఈ లాటరీ ప్రక్రియను ఎక్సైజ్ అధికారులు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. చిత్తూర్ అర్బన్ లో 22షాపులకు గాను 569 దరఖాస్తులు అందగా, చిత్తూరు రూరల్19 షాప్ లకు 464, కార్వేటి నగర్ సర్కిల్ లో 8 షాపులకు 294 దరఖాస్తులు, నగిరి సర్కిల్ పరిధిలో 11 షాపులకు గాను 221, పుంగనూరు సర్కిల్ లో 14 షాప్ లకు158 దరఖాస్తులు, పలమనేరులో 13 షాపులు ఉండగా 170 దరఖాస్తులు. కుప్పంలో 10 షాపులు గాను 321, పులిచెర్ల సర్కిల్ పరిధిలో ఏడు షాపులకు గాను 69 దరఖాస్తులు అందాయి. సోమవారం షాపులు వారిగా లాటరీ తీసి షాపులను కేటాయించనున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఆర్ఆర్ గార్డెన్ కళ్యాణమండపం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పూర్వ విద్యార్థులు కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంను ఇస్రో మాజీ సంచాలకులు పద్మశ్రీ డాక్టర్ నారాయణ అధ్యక్షతను ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థుల నుంచి కొత్త కమిటీ ఏర్పాటు చేసుకొని పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు కోసం మౌలిక వసతులు కల్పన కోసం కొత్త కమిటీ ద్వారా పని చేయాలని వారు తెలిపారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ అనురాధ మేడం, వీరయ్య, రాంగోపాల్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు .జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్,ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ను ఎల్.శ్రీనివాసులు ఇస్రో మాజీ ఉద్యోగి, ఆర్ ఐ ఒ డాక్టర్.ఆదురు శ్రీనివాసులు,ఆర్ ఎమ్ ఉమహేశ్వర్ ,ఉస్మాన్ బాషా,ఆది నారాయణ రెడ్డి,శివ కుమార్ రెడ్డి,సురేష్,వీర రాఘవులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీశ్రీశ్రీ యాకారమ్మ ఉత్సవాలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి గ్రామం నందు వెలసిన శ్రీశ్రీశ్రీ యాకారమ్మ (ఏకాంబిశ్వరి) అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. చివరి రోజు అమ్మవారు సింహ వాహనంపై ఊరేగింపు,పూలంగి సేవ దాత దాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గౌతమి గుణశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం - ఆటో ఢీ

## :ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - వి.కోట: మండల పరిధిలోని ముదరం దొడ్డి పంచాయతీ ఆళ్వారుపల్లి- నడిపే పల్లి మధ్య ఆదివారం సాయంత్రం ద్విచక్రవాహనం, ఆటోలు ఢీకొని ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే నడిపే పల్లి వైపు నుండి ప్రయాణీకులతో వి. కోట వైపు వస్తున్న ఆటోను గోనుమాకులపల్లికి చెందిన శోభన్ బాబు 22 శ్రీనివాసులు 50 లు ద్విచక్రవాహనం లో వెళుతూ ఢీకొన్నారు. దీంతో ద్విచక్రవాహనం లో వెళుతున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు క్షతగాత్రులను వి. కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కుప్పం మెడికల్ ఆసుపత్రి కితరలించారు. క్షతగాత్రులు మద్యం సేవించినట్లు సమాచారం.

# రొయ్యల పరిశ్రమ ప్రారంభం

విశాలాంధ్ర-చిల్లకూరు : మండలపరిధిలోని ఓడూరు గ్రామపంచాయతీలో గాయత్రి రొయ్యల పరిశ్రమ ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. స్థానిక శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, తెలుగుదేశం నాయకులు తానంకి నానాజీ చేతుల మీదుగా కార్యక్రమం జరిగింది. పెన్షర్ పరిశ్రమ డైరెక్టర్ ఘంటా మధుకృష్ణ, జడ్పీటీసీ మన్నెం శీనయ్య, సర్పంచ్ శారదమ్మ, పార్టీలకు అతీతంగా అందరూ నాయకులు, బంధు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. అధినేత నాగరాజుకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# దక్షిణ రింగ్‌రోడ్డు నిర్మించడం మాజీ మంత్రి బొజ్జల ఆశయం

## ఎంజిఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి కైలాసగిరుల మీదుగా వంద అడుగుల దక్షిణ రింగ్ రోడ్డు నిర్మించడం మాజీ మంత్రి దివంగత నేత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆశయం అని ఎంజిఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు అన్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ఎంజిఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు వారి తండ్రి లింగమనాయుడు పల్లి మాజీ సర్పంచ్ గుడ్లూరు చెంచు రామానాయుడు (94 సం.లు) తో కలసి ఊరందురు గ్రామం వెళ్ళి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మను కలిసి ఎంజిఎం గార్డెన్ లో పండిన రుద్రాక్ష పండ్ల నుండి సేకరించిన 36రుద్రాక్షల తో తయారు చేసిన రుద్రాక్ష మాలను బహుకరించి విజయదశమి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి అభివృద్ధి గురించి సుధీర్ఘంగా చర్చించారు. మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆశయాలను వివరిస్తూ తనతో ఎల్లప్పుడూ శ్రీకాళహస్తి అభివృద్ధి గురించి మాట్లాడేవారని ఐఐటి, ఐషర్ వంటి ప్రతిష్ఠాత్మకమైన విద్యా సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేసి అనేక పరిశ్రమలకు కేంద్రంగా శ్రీకాళహస్తి ని అభివృద్ధి పరచారని, ఇంకా పూర్తి కాకుండా మిగిలి పోయిన అయన ఆశయాలను గుర్తు చేశారు. అందులో మొదటిది చెర్లోపల్లి దగ్గర ఆరు లైన్ ల రోడ్ నుండి బూరుగమానుకండ్రిగ మీదుగా సువర్ణముఖి నదిని దాటి కైలాస గిరుల మీదుగా కాళంగి రోడ్డు చేరి అక్కడ నుండి ఎంజిఎం హాస్పిటల్స్ సర్కిల్ వరకు 100 అడుగుల దక్షిణ రింగ్ రోడ్డు నిర్మాణము అని తెలిపారు. దీనివలన తిరుమల లాగా శ్రీకాళహస్తి కైలాస గురులు అభివృద్ధి చేయడం. రెండవది, సోమశిల, సువర్ణముఖి కెనాల్ మధ్యలో ఆగిపోయిన 20 కిలోమీటర్లు కాలువను పూర్తి చేయడమని చెప్పారు. దీనివలన సువర్ణ ముఖి నదిలో నీటి నిల్వ పెరిగి పర్యాటకము, పరిశ్రమలు, వ్యవసాయం అభివృద్ధి చెందుతుందన్నారు. మూడవది : దేవస్థానం దగ్గర వున్న గొద్దేరు డ్రైన్ ని డ్రైన్ కమ్ రోడ్డు గా అభివృద్ధి చేసి దేవస్థానం దగ్గర ట్రాఫిక్ ని మెరుగు పరచడం. అని పై మూడు విషయాలను మల్లికార్జున నాయుడు బృందమ్మకి గుర్తు చేసారు. బొజ్జల బృందమ్మ మాట్లా డుతూ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో మాట్లాడి వారి తండ్రి ఆశయం అయినపై మూడు పనులను ప్రథమ ప్రాధాన్యత క్రమంలో ప్రణాళి కలు సిద్ధం చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంజిఎం గ్రూప్ విద్య, వైద్యం, వసతి, పరిశ్రమలు ఏర్పాటు చేసి వందల మందికి ఉపాధి కల్పించి శ్రీకాళహస్తి ప్రజలకు సేవలందిస్తూ అందరికి ఆదర్శంగా ఉంటున్నందులకు ప్రత్యేకంగా బొజ్జల బృందమ్మ ఎంజిఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజరాజేశ్వరి దేవి అవతారంలో నైనేరమ్మ

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని డేరా కండ్రిక గ్రామంలో ప్రసిద్ధి చెందిన నైనేరమ్మ ఆలయంలో అర్చకులు ఏలుమలై అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు రాజరాజేశ్వరి దేవి అవతారంలో దర్శన భాగ్యం కల్పించారు. ఉభయదారులుగా యువత, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు వ్యవహరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం ద్వారకా నగరానికి చెందిన ఇంజన్ శ్రీనివాసులు, జ్యోతి దంపతులు వారి పిల్లలను తులాభారం వేశారు. ఆలయానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, గీత, భాస్కర్, బొబ్బిలి రెడ్డి, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కలశాలు ఊరేగింపు

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో కొలువై ఉన్న నారాయణమ్మ పేరంటాలు అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయం నుండి ప్రారంభమైన ఉత్సవం పురవీధుల్లో భక్తుల కోలాహలం నడుము కలియతిరిగింది. ప్రతి వీధిలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవంలో కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ అలంకారాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా. గూడూరులోని వాలయానందపురంలో వెలసియున్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి గ్రామోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. వివిధ వేషధారణల నడుము, మేళతాళాలు మధ్య అమ్మవారిని ఊరేగించారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు. అదేవిధంగాగూడూరులోని హైస్కూల్ రోడ్డులో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. దసరా ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని శనివారం రాత్రి జరిగిన ఉత్సవంలో వేషధారణలతోపాటు, యువత కేరింతలు, బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా బోయకొండ గంగమ్మ

### - వైభవంగా ముగిసిన దసరా మహోత్సవ కార్యక్రమాలు

విశాలాంధ్ర-చౌడేపల్లి : శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా 9వ రోజున అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కొండపైన జరుగుతున్న దసరా మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరి రోజున యాగశాల నందు జరిగిన పలు కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి అమ్మవారి దర్శన భాగ్యము కల్పించారు.

## వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన తహసిల్దార్

విశాలాంధ్ర - దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని వరద ముప్పు ప్రాంతాలైన బురద మడుగు, కారికాడు, వేలుకాడు, మీజూ రు గ్రామాలను ఆదివారం తాసిల్దార్ శైల కుమారి పర్యటించారు. భారీ వర్షాలు,వరద ముప్పు ప్రాంతాలలో ఉన్న ప్రజలతో నేరుగా తాసిల్దార్ వారి బృందం మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఆ గ్రామాల్లో స్థితిగతులు తెలపాలని అధికారులకు ఆదేశించారు. వరదలు అధికమైతే ఈ గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని పునర వాసుల కేంద్రాలకు తరలించడానికి సిద్ధం చేశామన్నారు. అనంతరం పలు సూచనలు,సలహాలు అందజేశారు.

## తుఫాన్ ప్రభావం పై అప్రమత్తంగా ఉండాలి

### తహసిల్దార్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బంగాళాఖాతంలో ఏర్పడనున్న తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉంటుందని మరో ఐదారు రోజుల రాష్ట్రంలోని విస్తారంగా వర్షాలు కురుసే అవకాశాలు ఉండడంతో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమావేశం నిర్వహించి అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మండలం కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆదివారం మండల స్థాయి అధికారులతో తుఫాన్ ప్రభావం పై సమీక్ష నిర్వహించారు. ఈ తుఫాన్ ప్రభావం 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఉంటుందన్నారు ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం చేరేవరకు తుఫాన్ గమ్యాన్ని తెలిపే సైక్లోన్ ట్రాక్ పరిమితం కావడంతో ఈ నిర్ధారణకు వచ్చిందన్నారు దీంతో మండలంలో మోస్టర్ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మండలంలో బలహీన బలహీనంగా ఉన్న చెరువులను పరిశీలించి బలోపేతం చేయాలన్నారు, పశువులు, గొర్రెల కాపరులును అప్రమత్తం చేయాలన్నారు, జిల్లాలో అక్కడక్కడా తిరిగిపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది అన్నారు సహాయ చర్యలు కోసం, అధికారులు కమిటీ వేసి బృందాలుగా ఏర్పాటు చేయాలని సూచనలు అందించారు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు విపత్తుల నిర్వహణ సంస్థ వారు జిల్లా కేంద్రాలకు హెచ్చరికలు జారీ చేయడంతో మండల స్థాయి అధికారులు సంసిద్ధంగా ఉండాలని వారికి తెలిపారు. తహసిల్దార్ మండల స్థాయిలో అధికారులను కమిటీలు ఏర్పాటు చేశారు. పెద్ద పాలేరు చెరువును అధికారులు ఇరిగేషన్ సిబ్బంది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో త్రివిక్రమరావు, మండల రెండవ విద్యాశాఖ అధికారి ఆవల మునిసుబ్రహ్మణ్యం, ఎస్సై విశ్వనాథ్ నాయుడు, పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్, ముని రాజ, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంపై అధికారుల సమీక్ష

విశాలాంధ్ర - గూడూరు: బంగాళాఖాతంలో ఏర్పడనున్న తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉంటుందని, నాలుగు రోజుల రాష్ట్రంలోని విస్తారంగా వర్షాలు కురుసే అవకాశాలు ఉండడంతో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమావేశం నిర్వహించి అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. గూడూరు పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో ఆదివారం మండల స్థాయి అధికారులతో తుఫాన్ ప్రభావంపై సమీక్ష నిర్వహించారు. ఈ తుఫాన్ ప్రభావం 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఉంటుం దన్నారు. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి పశ్చిమ మధ్య బంగాళా ఖాతం చేరేవరకు తుఫాన్ గమ్యాన్ని తెలిపే సైక్లోన్ ట్రాక్ పరిమితం కావడంతో ఈ నిర్ధారణకు వచ్చిందన్నారు. అనంతరం సముద్ర తీరా ప్రాంత ప్రజలు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూధన్ రావు, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు,అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## పోలేరమ్మ ఆర్చి నిర్మాణానికి కురుగొండ్ల పూజలు

విశాలాంధ్ర- వెంకటగిరి : తన సొంత నిధులతో ఆర్చి నిర్మాణ కార్యక్రమం వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ చేపట్టారు. వెంకటగిరి పట్టణంలోని క్రాస్ రోడ్డు వద్ద పాల కేంద్రం సెంటర్ వద్ద వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ తల్లి ఆర్చి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పోలేరమ్మ వైభవాన్ని చాటి చెప్పే విధంగా ఆర్చి నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

## నగరి డివిజన్ వీఆర్ఏల సంఘ అధ్యక్షులుగా లోకనాథం

విశాలాంధ్ర-కార్వేటినగరం: చిత్తూరు జిల్లా గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం జిల్లా నాయకులు కోదండన్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈరోజు నగరి పరిధిలోని మండల లతో నగరిలో సమావేశం ఏర్పాటు వీఆర్ఏల సంఘం నగరి డివిజన్ అధ్యక్షులుగా లోక నాథం, ఉపాధ్యక్షులుగావెంకటేశులు మరియు ప్రధాన కార్యదర్శిగా బాబు, కోశాధికారిగా హరి, ఉప కార్యదర్శులుగా జగన్నాథం, పాండురంగంను శనివారం ఏకగ్రీవంగా నగరి డివిజన్ పరిధిలోని జిల్లా నాయకత్వం ఎంపిక చేయడమైనది. ఈ సందర్భంగా వీఆర్ఏల ప్రధాన సమస్యల అయిన పే స్కేల్ సాధన మరియు ప్రమోషన్ల గురించి సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యాచరణలో భాగంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు కట్టుబడి పోరాటాలకు సిద్ధంగా ఉండి భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరు ముందుండి నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరి డివిజన్ పరిధిలోని మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘంచే అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ సంకల్ప భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున దసరా పండుగని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విజయ దశమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సంకల్ప భవన నిర్మాణ కార్మిక సంఘం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సురేష్, వైస్ ప్రెసిడెంట్ దివాకర్, సెక్రటరీ కుమార్, జాయింట్ సెక్రటరీ రమణయ్య, జనరల్ సెక్రెటరీ గురవయ్య, సహాయ వైస్ ప్రెసిడెంట్ గురునాథం, సలహా కమిటీ సభ్యులు బాలాజీ, సోషల్ మీడియా కన్వీనర్ రమేష్, శ్రీ సంకల్ప భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు పేరిట కలివెలమ్మ అమ్మవారికి పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, మన్న సముద్రం గ్రామంలో శనివారం విజయదశమి సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు కలివెలమ్మ అమ్మవారి పూజలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పేరు మీద గ్రామ నాయకులు, గ్రామస్తులతో కలిసి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ మహిళలు గ్రామస్తులు పార్టీ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డిని శాలువాతో సత్కరించగా, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందించారు. విజయదశమి సందర్భంగా గ్రామస్తులకు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సదా శంకర్ నాయుడు, నారాయణశెట్టి, మోహన్ రెడ్డి, సతీష్, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాధమ్మ, జనసేన నాయకులు చంద్రబాబు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## పెద్దకనపర్తి వద్ద ట్రెంచ్ ఏర్పాటు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి వద్ద స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమంగా తరలించకుండా శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి ట్రెంచ్ ఏర్పాటు చేయించారు. పెద్దకనపర్తి వద్ద నుంచి అక్రమంగా వెంకటగిరికి ఇసుక తరలిస్తూ ఉన్నారు. ఇసుకాసురులకు రెవెన్యూ అధికారులు పలుమార్లు హెచ్చరించిన పట్టించుకోకపోవడంతో తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఇసుక తవ్వకాలు చేపట్టకుండా శనివారం రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ట్రెంచ్ ఏర్పాటు చేశారు. పెద్దకనపర్తి వద్ద ఇసుక తవ్వకాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని భానుప్రకాశ్ రెడ్డి తొట్టంబేడు తహశీల్దారు మధుసూదన్ రావును ఆదేశించారు. ఆ మేరకు ఆయన రెవెన్యూ, పోలీసు సిబ్బందితో వెళ్లి దారికి అడ్డంగా ట్రెంచ్ కొట్టి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అనుమతులు లేకుండా స్వర్ణముఖి నదిలో ఇసుక తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ మధుసూదన్ రావు, ఎస్ఐ ఈశ్వరయ్య హెచ్చరించారు. ఇందులో వీఆర్వో కృష్ణయ్య, సీనియర్ అసిస్టెంట్ నారాయణ, తలారి అంకయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను హెచ్చరిక నేపథ్యంలో ప్రాణ నష్టం లేకుండా చూడాలి

విశాలాంధ్ర-సత్యవేడు: రానున్న నాలుగు రోజులు పాటు తుఫాను ప్రభావం వల్ల అతి భారీ నుంచి భారీ వర్షాలు పడుతుందన్న వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రాణ,జంతు నష్టం తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దార్ సుబ్రమణ్యం గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తుఫాను ప్రభావంపై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు పట్ల వివిధ శాఖల అధికారులతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దారు సుబ్రమణ్యం మాట్లాడుతూ అక్టోబరు 14,15,16,17 తేదీలలో తీవ్ర తుఫాను ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది అన్నారు. ఈ నేపథ్యంలో తుఫాను ప్రభావాన్ని ఎదుర్కోవడానికి అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు వారి పరిధిలోనే చెరువులు పటిష్టతను పరిశీలించడంతోపాటు జనజీవన లోతట్టు ప్రాంతాలను గుర్తించాలన్నారు. తద్వారా ముప్పుకు గురయ్యే పక్షంలో లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి భోజనం తదితర వసతులను కల్పించాల్సి ఉందన్నారు. అయితే తుఫాను ప్రభావం ఎదుర్కోవడానికి అధికారులందరు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఇందుకోసం రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్ తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ఆయా అధికారులు అందరూ వారి వారి ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలన్నారు. దీని పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను కూడా నియమించడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్, మండల పరిషత్ ఇంజనీర్ ఇబ్రహీం ఖాన్, తెలుగు గంగ జేఈలు వెంకటేశ్వర్లు, మహేష్ బాబు, సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ ముని రవికుమార్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సురేష్, పలువురు పంచాయతీ సెక్రటరీలు, పోలీసులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర -ఓజిలి: మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఓజిలి తహసిల్దార్ పద్మావతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఈనెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆమె తెలియజేశారు. అందువలన ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం దామలచెరువు గ్రామపంచాయతీ మబ్బు నాయన పల్లి లో దేవి నవరాత్రి ఉత్సవాలను మబ్బునేని చైతన్య కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మూడవ తేదీ నుండి అమ్మవారిని ప్రతిరోజు ఒక్కొక్క అవతారంలో అలంకరించారు. అమ్మవారికి అభిషేకం నిర్వహించి,నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. సాయంత్రం మంగళ వాయిద్యాలు నడుమ బాణసంచా పేల్చుతూ,పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొబ్బునేని చైతన్యకుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొబ్బునేని రఘుపతి,కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా అల్లి ఎల్లమ్మ గ్రామోత్సవం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: దసరా మహోత్సవాలలో భాగంగా విజయ దశమిని పురస్కరించుకొని మండల కేంద్రంలో కొలువైన అల్లి ఎల్లమ్మ దేవస్థానంలో అతి వైభవంగా గ్రామోత్సవ వేడుకలు నిర్వహించారు. గంగాధర్ నెల్లూరు గ్రామ దేవత అయిన అల్లి ఎల్లమ్మ దసరా మహోత్సవం తొమ్మిది రోజులు అతి వైభవంగా వివిధ రూపాలలో అలంకరణలో అమ్మవారిని ఆలయ అర్చకులు ఆనంద అయ్యంగార్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చివరి రోజైన విజయ దశమి రోజున అమ్మవారిని ఉదయం మహాభిషేకం నిర్వహించి అమ్మవారు పుట్టిన తోపు నుండి గెరిగను ప్రతిష్ఠించి ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో ప్రతిష్ఠించి అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అతి వైభవంగా విశేష పుష్పాలంకరణతో గ్రామోత్సవం నిర్వహించారు. కేరళ వాయిద్యం, పిల్లనగ్రోవి, పంబ వాయిద్యాలతో గ్రామం వీధులలో అమ్మవారిని అతి వైభవంగా ఊరేగించారు. ఆలయంలో దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త పార్థసారధి రెడ్డి, ఆలయ నిర్వాహకులు గుణశేఖర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్ గ్రామస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బావిలో పడి వలస కార్మికుడి మృతి

విశాలాంధ్ర -పాకాల : వలస కార్మికుడు బావిలో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి పాకాల మండలంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాకాల మండలం దామలచెరువు గ్రామపంచాయతీ జింకలమిట్ట గ్రామ సమీపంలోని ఓ ప్రైవేట్ ఫ్యాక్టరీ లో అస్సాం రాష్ట్రం మరిగాన్ జిల్లా కుజిస్తర తాలూకా బకరైతి గ్రామానికి చెందిన దిగెన్ బర్దోలై (40 ), అతని ఇరువురి సోదరులు కాంటాక్ట్ వర్కర్లుగా పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి సుమారు 9:45 నిమిషాల ప్రాంతంలో దిగేన్ బర్దోలై ఫ్యాక్టరీ వెలుపల గల బావిలో పడిపోయాడు. ఇది గుర్తించిన సహ కార్మికుడు పరుగున వెళ్లి వారి సోదరులకు తెలిపారు. అందరూ కలిసి బావిలో నుండి అతడిని వెలికి తీశారు. అతడు అప్పటికే మృతి చెంది ఉండడంతో పాకాల పోలీస్ స్టేషన్లో సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### శ్రీ సాయి సన్నిధి సత్సంగ మందిర్‌లో

## లక్ష తమలపాకులతో పూజలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణం లోని పాలెం దగ్గర ఉన్న శ్రీ సాయి సన్నిధి సత్సంగ మందిర్‌లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మందిరం అధ్యక్షులు పాదర్తి రవీంద్రారెడ్డి మరియు మందిరం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది,శ్రీషిరిడి సాయి బాబా 106వ మహా సమాధి సందర్భముగా 108 కొబ్బరికాయల నీటితో బాబాకు అభిషేకాలు చేశారు,అనంతరం 108 స్వర్ణ పుష్పాలతో అష్టోత్తర శతనామ పూజలు చేయడం జరిగింది,అలాగే శ్రీ సాయి నాధునికి సహస్ర నామాలతో లక్ష తమలపాకుల పూజలు చేయడం జరిగింది,మహా సమాధి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. ఈ సందర్భముగా భక్తులకు అన్నప్రసాదాలు పంచి పెట్టారు.

## భారతీయ జనతా పార్టీలోకి గవ్వల అశోక్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతికి చెందిన పాత్రికేయులు గవ్వల అశోక్, భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి రాష్ట్ర అధికారి ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప సమక్షంలో బిజెపి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సంద ర్భంగా బిజెపి కార్యాలయంలో జిల్లా పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాం తాలకు అనుగుణంగా పనిచేస్తూ బలోపేతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, వరప్రసాద్, పెను బాలచంద్ర, అజయ్, దా శ్రీహరి, లక్ష్మీపతి, శ్రీను, వెంకటేష్, మునేంద్ర, రాపూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రథమ స్థానంలో ముగ్గురు విద్యార్థులు

**విశాలాంధ్ర-సత్యవేడు:** తమిళనాడు అరణిలో ఆదివారం జరిగిన డాక్టర్ అబ్దుల్ కలాం మెమోరియల్ ద్వితీయ రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 24 పోటీలలో సత్యవేడుకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిలో పట్టణంలోని దలవాయి అగ్రహారం మెయిన్ స్కూల్లో చదువుతున్న విద్యార్థి రిత్విక్ యాదవ్, మాస్టర్ స్కూల్, కింగ్స్ స్కూల్లో చదువుతున్న నజియభాను, లక్షిక ఉన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉచిరై స్పోర్ట్స్ కరాటే అకాడమీ అధ్యక్షులు ఏడవ డాన్ బ్లాక్ బెల్ట్ శివకుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పరంధామన్ తదితరులు కరాటే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రం, ట్రోఫీని అందించారు. దీంతో కరాటే వీరులుగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ భువనేష్కు బహుమతులు గెలుచుకున్న విద్యార్థి తల్లిదండ్రులు సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఆరనిలో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు ఆద్యాంతం ఉత్కంఠ భరితంగా కొనసాగింది. కరాటే పోటీలో సత్తా చాటిన ముగ్గురు విద్యార్థులను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సీపీఐ ఘన నివాళి

**విశాలాంధ్ర-తిరుపతి:** మేధావి రచయిత ప్రొఫెసర్ సాయిబాబా మృతికి భారత ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి బైరాగి పట్టెడ లోని సీపీఐ కార్యాలయం లో ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సంతాప సూచికంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేస్తూ అనేకమంది విద్యార్థులను సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ ఉన్నత విద్యను అందించిన ప్రొఫెసర్ సాయిబాబాను భారత ప్రభుత్వం ప్రధానంగా బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద ప్రధాని మోడీ కక్ష సాధింపుల్లో భాగంగా సాయిబాబాను మావోయిస్టు సానుభూతిపరుడు పేరుతో 9 సంవత్సరాల పాటు అక్రమ నిర్బంధంలో ఉంచి అన్ని రోగాలు రావడానికి ప్రభుత్వమే కారణమని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు ప్రొఫెసర్ సాయిబాబా ఐదేళ్ల కాలంలోనే అంగవైకల్యంగా వీల్ చైర్ లోనే తన జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తూ జైల్లో సైతం వీల్ చైర్ పైనే నిర్బంధాన్ని ఎంతో ధైర్యంగా ఎదుర్కొన్నారని ఆయన కొనియాడారు ప్రొఫెసర్ సాయిబాబా సమాజం పట్ల సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆయన తన రచనలలో పొందుపరిచారు అని అన్నారు ఆదివాసుల హక్కుల కోసం మాట్లాడిన మానవ హక్కుల నేతగా పేరు పొందాడని 90 శాతం అంగవైకల్యం కలిగిన వ్యక్తి నీ ఎలాంటి ఆధారాలు లేని కేసులో ఇరికించి పథకం ప్రకారం చంపాలనే ఆలోచనతోనే ఆయనపై దేశద్రోహం కేసు మోపి జైలుకు నెట్టడం అత్యంత అప్రజాస్వామికం అన్నారు ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని ధోరణితోనే ఈ దారుణానికొడిగట్టారని అయితే భారత ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయి అన్నారు గతంలో బ్రిటీష్ ప్రభుత్వమే సర్దార్ భగత్ సింగ్ను ఉరితీస్తే ఉద్యమాలు ఆగాయా? ప్రశ్న ఆగిందా? అన్న విషయం మర్చిపోయి ఈరోజు సాయిబాబాను హత్య చేయడం దుర్మార్గం అన్నారు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందారని మనం పత్రికల్లో చదువుతున్నాం. కానీ ఆ అనారోగ్యానికి కారకులు నరేంద్ర మోడీ కాదా అని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వమైనా ప్రశ్నలను.. ప్రశ్నించే గొంతులను చంపలేవని అలా చేయడం సాయిబాబా మొదటి వ్యక్తి కాదని అలా అని చివరి వ్యక్తి కూడా కాదని అన్నారు సాయిబాబా ఆలోచనలను సాయిబాబా ఆశయాలను ముందుకు తీసుకోవడానికి సిపిఐ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ బండి చలపతి నగర కార్యదర్శి జే విశ్వనాథ్ వివిధ ప్రజాసంఘాల నాయకులు ఎన్డి రవి, ఎన్ శ్రీరాములు ఎం రామకృష్ణ జె నాగరాజు ఆర్ బలరాం వినయ్, గోవింద స్వామి, హరికృష్ణ, అల్లా బక్షు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో తూర్పు మండలాల్లో సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు కూడా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలంటూ పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లల్లో ఎవరూ నివాసం ఉండవద్దన్నారు. అలాంటి ఇళ్లపై మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులకు ముందే సమాచారం తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పిస్తామని తెలిపారు. ప్రాజెక్టు పరివాహక ప్రాం తాలు, నదీ పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగులలోకి ఎవరూ వెళ్లొద్దని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వ్యాధులకుగురైన వారికి తక్షణ చికిత్స అందేందుకు గ్రామ, వార్డు సచివాలయ వైద్య, ఆరోగ్య శాఖ అధికా రులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని... జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు అందరు జిల్లా యంత్రాంగానికి అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**విశాలాంధ్ర-తిరుపతి:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని భారత వాతావరణ శాఖ వెల్లడించిన మేరకు నైరుతి బంగాళాఖాతంలో సోమవారానికి అల్పపీడనం ఏర్పడనుందనే హెచ్చరి కలు మరియు రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల అక్టోబర్ 14 నుండి 17 తేదీల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహణ రద్దు చేస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే డివిజన్, మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు కూడా రద్దు చేస్తున్నట్లుగా తెలుపుతూ, జిల్లాకు భారీవర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా గార్లపాటి సాహితీ పురస్కారాలు

- 5 మంది రచయితలు, ఇద్దరు రైతులకు ప్రదానం
- తల్లిదండ్రుల పేరుతో సాహితీ సేవ

**విశాలాంధ్ర-తిరుపతి:** సాహితీ రచన మనిషి వ్యక్తిత్వ వికాసానికి గీటురాయని సమాజాన్ని ముందుకు నడిపిస్తుందని పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, సర్వోత్తమ రావు కొనియాడారు. ఆదివారం తిరుపతి నగరంలోని రాస్ భవనంలోని సమావేశ మందిరంలో విశ్వశ్రీ సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో గార్లపాటి దామోదర నాయుడు తల్లిదండ్రులు, తాత పేర్లు మీద సాహితీ పురస్కారాలు ప్రదానం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పేరుతో పురస్కారాలు ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. మరొక అతిథి రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధిలో భాగంగా భాషను బతికిస్తున్న కవులు, రచయితలకు పురస్కారాలతో ప్రోత్సహించడం హర్షణీయమన్నారు. వివిధ సాహిత్య ప్రక్రియల్లో కృషి చేసిన 5 మంది కవులు రచయితలైన లంకిపల్లి కన్నయ్య నాయుడు, డాక్టర్ రామలక్ష్మి,జిల్లేళ్ళ బాలాజీ, గుడివాడ అన్నయ్య నాయుడు, పేరూరు బాలసుబ్రమణ్యం, పాటు ఇద్దరు రైతులు కోటపాటి గంగాధరం, నరసింహులు నాయుడు లకు గార్లపాటి సాహిత్య పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం గార్లపాటి దామోదర నాయుడు సభాధ్యక్షత వహించగా శతావధాని ఆముదాల మురళి, ఏనుగు అంకమనాయుడు పురస్కార గ్రహీతలను పరిచయం చేశారు. సభా పరిచయం వేమూరి జయరాం ప్రసాద్ చేయగా సభ నిర్వహణ మన్నవ గంగాధర ప్రసాద్, వందన సమర్పణ నెమిలేటి కిట్టన్నలు చేశారు. ఒక్కో పురస్కార గ్రహీతకు 5 వేల రూపాయలు నగదుతో పాటు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంపెల్ల రవిచంద్ర, తోట వెంకటేశ్వర్లు, యువశ్రీ మురళి, గాలి గుణశేఖర్, ఆర్.సి.రాజు, ఉదయ్ కుమార్, పరమేశ్వరయ్య, మస్తానమ్మ, సుహాసిని, కొనిదెల శోభ, సుభద్ర, యం.ఆర్.అరుణకుమారి, సహదేవ నాయుడు, డాక్టర్ మౌని, గొడుగుచింత గోవిందయ్య తిరువాయిపాటి రాజగోపాల్, మోహన మునిసిద్దా రెడ్డి, పసపల హరికృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా బోయకొండ గంగమ్మ

- వైభవంగా ముగిసిన దసరా మహోత్సవ కార్యక్రమాలు

**విశాలాంధ్ర-చౌడేపల్లి:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా 9వ రోజున అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు కొండపైన జరుగుతున్న దసరా మహోత్సవాలు శనివారంతో ముగిశాయి చివరి రోజున యాగశాల నందు జరిగిన పలు కార్యక్రమాలు భక్తులను అలరించాయి. శ్రీదేవి రఘురామి రెడ్డి, వంశీ ప్రియ సామిత్ రెడ్డి, వాయల్పాడు దసరా ఉభయమునకు రూ. 1,01,116లు చెల్లించినారు. దుర్గ చంద్ర శేఖర్ రెడ్డి, రామాపురం, కడప మురళి మోహన్ రెడ్డి, మాజీ ప్రింటింగ్ ప్రెస్ ఛైర్మన్, పులిచెర్ల వెన్నెల నాగరాజు నాయుడు, తిరుపతి సింధు శ్రీ క్రిష్ణ చైతన్య రెడ్డి, పీలేరు కన్యా కుమారి శ్రీ మురళి బాబు, మదనపల్లి పద్మజ మధుసూధన్ రెడ్డి, పులిచెర్ల దేదీప్యా రెడ్డి మోహన్ సుభాష్ రెడ్డి, పులిచెర్ల సంధ్య రాణి ఉదయ్ కుమార్ రెడ్డి, పీలేరు కవిత రఘుపతి నాయుడు, మదనపల్లి అశ్విని ఈశ్వర్ కుమార్, మంజునాథ్ ఎలక్ట్రికల్స్, మదనపల్లి ఆశా రాణి మునిరాజ్, ఏ ఆర్ ఫంక్షన్ హాల్, పుంగనూరు వా మంజుల నటరాజ్, పుంగనూరు కుసుమ కుమారి దేవేంద్ర, ఇండియన్ బ్యాంక్ మేనేజర్, పుంగనూరు ప్రదీప్ బెంగళూరు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హోమము, చండీ హోమము నిర్వహించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు.